


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

సోమవారం, నవంబర్ 27, 2023 పేజీలు :


### పాలకుర్తిని

## అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**-పాలకుర్తి ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించండి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పాలకుర్తి, నవంబర్ 26, మనం న్యూస్ :** నియోజకవర్గం అవకాశం ఇచ్చి గెలిపిస్తే మీ కండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు . ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కోతుల బాధ అయ్యం గారి పెల్లి తిరుమలగిరి రాఘవపురం తొర్రూరు గ్రామాలలో ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో, బతుకమ్మలతో, డోలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు తెప్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసినట్లు ఆయన చెప్పారు. గతంలో. కరెంట్ లేక ఏ రకమైన సాగు లేక పొలాలన్నీ బీడు వాలిపోయాయని అలాంటిది 24 గంటల కరెంట్ రైతుబంధు, దళిత బంధు, ఆసరా పెన్షన్లు,కల్యాణలక్ష్మి ఇంకా ఇలా చెప్పుకుంటుపోతే అన్ని వర్గాలు అభివృద్ధి చెందే పథకాలు చాలా తీసుకొచ్చామని ఆయన అన్నారు.మీ కష్టకాలం లో కరోనా సమయం లో మిమ్మల్ని అందుకున్నాను..కొన్ని కోట్లు ఖర్చు పెట్టి ఇంజెక్షన్లు, ఆక్సిజన్ సిలిండర్ మరియు ట్రీట్మెంట్ చేయించానని చెప్పారు.వేల మంది మహిళలకు కుట్టుమీషన్ లో ట్రైనింగ్ ఇప్పించి సంగెం టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు ఇప్పించానని ఇంకా ఇప్పిస్తానని యువకులకు 23 వేల డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పించి వాళ్లకు భవిష్యత్ కోసం భీమా చేయించామని

ప్రతి గ్రామం లో 70-80 మంది చదువుకున్న యువతి యువకులకు వారి స్కిల్స్ కి తగిన విధంగా హైదరాబాద్ లో ట్రైనింగ్ ఇప్పించి వారికి తగిన జాబ్స్ ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు. పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మరోసారి గెలిపించండి మీకు అండగా ఉంటానని ఆయన అన్నారు తెలంగాణను ముంచింది కాంగ్రెస్ పార్టీ అని పార్టీ హయంలో కరెంటు కష్టాలు అనుభవించారని చెప్పారు నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేశానని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తానని ఆయన చెప్పారు. సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ భవిష్యత్తు ఉందని రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని కెసిఆర్ కు తనకు అండగా ఉండాలనిఆయన ప్రజలను కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడినట్లు ఆయన చెప్పారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి జెడ్పిటిసి పి శ్రీనివాసరావు సర్పంచులు మల్లారెడ్డి భాస్కర్ రెడ్డి నాయకులు కూటికంటి రాజు నరేష్ ముస్కు రాంబాబుఆయా గ్రామాల ఇంచార్జులు పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### మీ అభివృద్ధి కావాలా

## కేసీఆర్ అభివృద్ధి కావాలా ?

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి**





**హనుమకొండ, నవంబర్ 26, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ప్రజాదీవెన యాత్ర ఈ రోజు 62 వ డివిజన్ సోమిడి నుండి ప్రారంభమై కాజీపేట చౌరస్తా వద్ద ముగుస్తుంది. అనంతరం కాజిపేట చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పా టు చేయడం జరిగింది, ఈ కార్యక్ర మానికి ముఖ్య అతితిఉగా చత్తిస్గడ్ ముఖ్యమంత్రి భుపేష్ భాగాల్, తీన్మార్ మల్లన్న హాజరైనారు. ఈ సందర్భంగా చత్తిస్గడ్ ముఖ్యమంత్రి భుపేష్ భోగాల్ మాట్లాడు తూ నాలుగు రాష్ట్రాల్లో ఎన్నిక లు ముగిసినాయి. తెలంగాణాలో ఈ నెల 30 న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కసిఆర్ కుటుంబం అభివృద్ధి కోసం వోటు వేస్తారా? మీ అభివృద్ధి కోసం ఓటు వేస్తారా ? ఆలోచించండి తెలంగాణా కోసం వరంగల్ లో ఎన్నో ఉద్యమాలు చేసినం ఎన్నో ఆందోళనలు చేస్తే కాని తెలంగాణా రాష్ట్రము ఏర్పడలేదు తెలంగాణా మీ కోసమా కేసిఆర్ కోసమా? రెండు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజల సొమ్మును దోచుకున్నది. బడుగు బలహీన వర్గాలను, ఆదివాసిలను మోసం చేసింది కేసిఆర్, నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ రాలేదు ఉద్యోగాలు రాలేదు, 3 ఎకరాల భూమి రాలేదు పెద్ద నోట్లు రద్దు చేసి నల్ల ధనాన్ని రూపు మాపుతానని చెప్పిండు చేసాడా ? ధనాన్ని రూ పు మాపి మీ ఖాతాల్లో 15 లక్షలు జమ చేస్తా అన్నాడు జమ చేసిం ? సంవత్సరానికి 2 కోట్ల ఉద్యో గాలు ఇసా అని అన్నాడు ఇచ్చాడ ? ప్రజల నెత్తిన జిఎస్టి వేసి మధ్యతరగతి ప్రజల నడ్డి విస్రుచాడు మోడీ ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోఆలు ఇస్తానని అన్నాడు ఇచ్చాడ? మోడీకి గ్యారంటి లేదు అయన గ్యారంటిలకు ఎలాంటి గ్యారంటీ లేదు

-మిగతా 2లో

## స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలిచేది నేనే

- అధికారంలోకి వస్తుంది కాంగ్రెస్
- ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్
- స్టేషన్ గన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 26, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆదివారం ఘనపూర్ మండల పరిధిలోని చాగల్ లో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర తో గ్రామ ప్రజలు మాట్లాడుతూ మాకు సరైన రోడ్డు మార్గాలు గాని తాగునీరు కానీ ఇండ్లు గాని ఎలాంటివి లేవు గ్రామపంచాయతీ మారడం వల్ల మా బతుకులు మారలేదని తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కెసిఆర్ కొత్తగా జిల్లాలు కొత్త మండలాలు కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి కనీసం ఆ గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కూడా

-మిగతా 2లో

### అమరుల త్యాగ ఫలితమే

## తెలంగాణ ఎవరి సొత్తు కాదు

**మామిడాల యశస్విని రెడ్డి**





**పాలకుర్తి/ దేవరుప్పుల, నవంబర్ 26, మనం న్యూస్ :** మండలంలోని పెద్ద తండా, మాధాపురం, తూర్పు తండా, దేవునిగుట్ట తండా, పొట్టిగుట్ట తండా, దుబ్బ తండాలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వించిన 'గడప గడపకు కాంగ్రెస్' ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డికి టపాసులు పేల్చి, డప్పుచప్పుల్లతో, మహిళల కోలాటాలతో, బతుకమ్మలతో ఎదురేగి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. పలువురు నాయకులు, కార్యకర్తలు యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్

-మిగతా 2లో

## అవినీతి, అక్రమాలు, అసమర్థ పాలనకు చరమగీతం పాడుదాం

-తూర్పు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ నవంబర్ 26 మనం న్యూస్:** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని 34 వ డివిజన్ లో పద్మావతి ఫర్నిచర్స్, పల్లవి హాస్పిట్, స్పుత్నిక్ స్కూల్, శ్రీరామ టెంపుల్, గవర్నమెంట్ స్కూల్, ఖమ్మం బైపాస్ రోడ్ ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ రోజు రోజు కు బీజేపీ పార్టీ మరింత బలపడుతుందని, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు తూర్పు ప్రాంతంలో మనుగడ లేదని, ఒక కొత్త నాయకుడిని, బిజెపి పార్టీని, ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. 40 సంవత్సరాలు కాంగ్రెస్ పాలన, పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలన చూసి ప్రజలు విసుగు చెందారని, అవినీతి అక్రమాలు, అసమర్ధ పాలనకు తూర్పు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఈసారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, వరంగల్ అభివృద్ధిని కోరుకుందాం అని అన్నారు. అవినీతి అక్రమ ఆస్తులు సంపాదించుకొని మళ్లీ ఓటర్లను మభ్యపెట్టి మద్యం డబ్బుతో ప్రజలను కొనాలని ఇద్దరు నాయకులు చూస్తున్నారని, మీ ఓటుతో ఈసారి బుద్ధి చెప్పాలని, ఒకసారి నియోజకవర్గంలో బిజెపికి అవకాశం ఇవ్వాలని నరేంద్ర మోడీ సంక్షేమ పాలనను అవినీతి రహిత పాలన తీసుకు వద్దామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలన్నింటిలో కేంద్రం వాటా ఉంటున్నదన్న విషయాన్ని గమనించాలని కోరారు. బిజెపి గెలిస్తే సంక్షేమ పథకాలు కానీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్హులకు మాత్రమే అందే విదంగా చూస్తానన్నారు. పైరవీలకు తావివ్వనని హామీ ఇచ్చారు. ప్రతీ సామాన్యుడు తన వద్దకు ఇతరుల ప్రమేయం లేకుండా నిర్భయంగా వచ్చి తమ కష్టాలు, సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. తూర్పు నయోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### స్టేషన్ ఘన్‌పూర్

## ఎమ్మెల్యేగా గెలిచేది నేనే

**మొదటి పేజీ తరువాయి....** కలిగించలేనటువంటి దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది ప్రతి గ్రామానికి కావలసినటువంటి విద్యా వైద్యం, రవాణా సౌకర్యాలు లాంటివి కలిపించ లేనటువంటి దుర్మార్గమైన పాలన ఈ కేసీఆర్ పాలన 10 సంవత్సరాలు మాయమాటలు చెప్పుకుంటూ వచ్చిన డబుల్ బెడ్రూం కట్టిస్తా మొదట మేమే కట్టిస్తామని చెప్పి ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత కేటీఆర్ ఐదు లక్షలు ఇస్తామని చెప్పి మరుసటి సంవత్సరం ఆర్థిక మంత్రి హరీష్ రావు కేవలం 3లక్షల ఇస్తానని మాయమాటలు చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెట్టుకుంటూ సంవత్స రాలు గడిపారే తప్ప ఒక్క ఇల్లైనా కూడా కట్టలైనటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది కావున డబుల్ బెడ్ ఇండ్లు వచ్చిన వాళ్ళందరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి.డబుల్ బెడ్రూంలు రానటువంటి వాళ్ళ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి దళిత బంధు వచ్చిన వాళ్ళందరూ టిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి దళిత బంధు రానటువంటి వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు అనుబంద సంఘాల అధ్యక్షులు యువజన నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

### మీ అభివృద్ధి కావాలా

# కేసీఆర్ అభివృద్ధి కావాలా ?

**మొదటి పేజీ తరువాయి....** బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని ఎన్నో హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కింది. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గెలుపు కోసం ఛత్తీస్ గడ్ ముఖ్యమంత్రి రావడం చాల సంతోషం, ఏసీఆర్ ఇప్పుడు చేసిన సంక్షేమ పథకాలు భుపేష్ భాగెల్ ఛత్తీస్‌గడ్ లో ఎప్పుడో చేసిండు. గవర్నమెంట్ ఉద్యోలందరికి పోస్టల్ బ్యాలట్ అవకాశం కల్పించకుండా మోసం చేసాడు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని చెప్పి ఈరోజు కేసిఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు బ్యాలట్ లేకుండా కుట్ర చేసిండు. వరంగల్ పశ్చిమలో ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ రాలేదు, దళిత బందు రాలేదు, బిసి బందు రాలేదు మన వరంగల్ పశ్చిమకు ఏదైనా వచ్చింది అంటే ఆడి స్మశాన వాటికలు, వైన్స్ షాప్ లు బెల్ట్ షాప్ లు 2016 జనవరి 10 న కేసిఆర్ వరంగల్ కు వచ్చి ఏమి చెప్పిండు ప్రపచాన్నే తలదన్నే విధంగా వరంగల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు చేసాడ ? వరంగల్ అభివృద్ధి జరగలేదు. కేసిఒర్ పథకాలు ఎలా ఉన్నాయంటే రైత్ భీమ అంటే ఏంటిది రైతు చనిపోతే ఐదు లక్షలు ఇస్తా అని అంటున్నాడు అంటే 5 లక్షల కోసం చనిపోవాల ? రైతు చనిపోతే నువ్వు 5 లక్షలు ఇస్తానని అంటున్నావు నేను నీకు 10 లక్షలు ఇస్తాను నువ్వు చనిపోతవా ? కేసిఆర్ సోపతి పడితే వైన్స్ షాప్ లకు పోతాం, నాయిని రాజేందర్ రెడ్డి సోబతి పడితే అభివృద్ధి వైపు పొతం. ఈ రోజు తెలంగాణాలో కరంటు ఉన్నది అంటే ఆది ఛత్తీస్ గడ్ సిఎం పుణ్యమే కేసిఆర్ గుర్తు ఉంచుకో, ఈసారి కేసిఆర్ కు మల్లి ఓటేస్తే మీ జీవితాలు ఆగమవుతాయి కాబట్టి నాయిని రాజేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బిసి లోన్స్, మైనారిటీ లోన్స్, ఎస్.లోన్స్ రాలేదు. 500 మంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఐదు సంవత్సరాలు దాటుతున్న ఇంతవరకు ఒక్క ఇల్లు ఇవ్వని అసమర్ధ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్. తెలంగాణా ఏర్పడ్డాక 18 వేల మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణా రాష్ట్రంలో లక్షల కోట్ల అప్పులుగా మార్చాడు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టాడు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో శంకుస్థాపనలు ఎన్నో చేసాడు. ఎన్నికలు అయిపోయాక వాటిని తుంగలో తొక్కాడు. ప్రాజెక్ట్ ల పేరిట లక్షల కోట్ల రూపయలు దోచుకున్నాడు. చత్తీస్‌గడ్ రాష్ట్రము దేశానికి ఆదర్శం ఈ రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలి వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ. గా గెలిచినా వెంటనే 6 గ్యారంటీ స్కీం లను వెంటనే అమలు చేస్తాం, కాజిపేట పై ప్రత్యేక శ్రద్ధ చూపి కజిపేట అభివృద్ధికి తోడపడుతాను. కాబట్టి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభా రాణి, అస్సాం ఎమ్మెల్యే రికుబుద్దిన్, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘువ రెడ్డి, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలితమే...

**మొదటిపేజీ తరువాయి...**పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా అత్తమామలు ఎటువంటి రాజకీయ అనుభవం లేకుండానే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, అదే అధికారంలోకి వేస్తే ఇంకా అభివృద్ధి చేస్తామని, మనకు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని, నన్ను గెలిపిస్తే నాకు వచ్చే ఎమ్మెల్యే జీతం కూడా మీకోసం ఖర్చు పెడతానని, అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలుచేస్తుందని, మేము రాజకీయాల్లోకి వచ్చిందే మీకు సేవ చేసేందుకేనని, నేను మీ బిడ్డను నన్ను ఆశీర్వదించండని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ నాయకులు మీకు డబ్బులు ఇచ్చినా సంతోషంగా తీసుకోండన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆ నలుగురు మాత్రమే ఉద్యోగాలు తెచ్చుకున్నారని. మార్పు రావాలి, కాంగ్రెస్ రావాలని మనం 20 వేల మెజారిటీతో గెలువబోతున్నామని ఇంటెలిజెన్స్ రిపోర్ట్ వచ్చిందని, మన గెలుపును ఆపడం ఎవరి తరం కాదని ఆశభావం వ్యక్తం చేశారు. నేను అధికారంలోకి రాగానే యువతకు అండగా ఉంటానని, అందుకే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మినారాయణ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసారపు ధర్మారెడ్డి, యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, ఎస్సిసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, నాయకులు రెడ్డి రాజుల రమేశ్, పారుపెల్లి శ్రీనివాస్, పులిగిల్ల వెంకన్న, ఆయా గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తుంది.. గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్

**చిల్పూర్, మనం న్యూస్ :** ఈరోజు చిల్పూర్ మండల పరిధిలోని చిల్పూర్ లో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి సింగపురం ఇందిర గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎలక్షన్ అప్పుడు ఓటేసు కొని గెలిచిన నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని మాకు సరైన రోడ్డు సౌకర్యం లేదని ఇండ్లు కట్టేయ లేదని మరియు విద్యార్థులకు సరైన పాఠశాల కూడా లేదని ప్రభుత్వా దావకన కూడా లేదని మరియు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆనాడు కాంగ్రెస్ సమయంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్ల లోని ఉన్నాము కేసిఆర్ ఒక్క ఇల్లు కూడా కట్టియలేదు అని గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగినది అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 8



గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లాగానే తప్పకుండా అమలు చేస్తామని, గ్రామ పంచాయతీలును మండలాలుగా చేసి కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందో? టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి చెప్పాలి ఒక ప్రభుత్వ భవనాలను కట్టించారా? లేక 100 పడకల ప్రభుత్వ వైద్యశాలను కట్టించారా? అంగన్వాడి సెంటర్లను మంజూరు చేశారా ?పశువైద్యశాలను మంజూరు చేశారా? చదువుకునే విద్యార్థులకు ఇంటర్మీడియట్ కాలేజ్, గ్రంధాలయాలు ఏర్పాటు చేశారా?కనీసం ఒక్క రేషన్ షాప్ నైనా కేటాయించారా? ఇవేవీ ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయ కుండా కేవలం గ్రామపంచాయతీలును మండలాలుగామార్చి రాజకీయ లబ్ధి కోసమే ప్రకటించారు కావున రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్ర మాంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు బ్లాక్ నాయకులు మండల ముఖ్య సీనియర్ నాయకులుమైనార్టీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎంపీటీసీ లు బ్యాంకు డైరెక్టర్ లు నియోజకవర్గ, మండల,గ్రామ సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ లు యువజన కాంగ్రెస్ నాయకులు బూత్ ఎన్రోలర్ లు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామ యూత్ అధ్యక్షులు వివిధ గ్రామాల సర్పంచ్ లు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి దయాకర్ రావును అధిక మెజారిటీతో గెలిపించాలి



**రాయపర్తి, నవంబర్ 26, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం వివిధ తండాలలో (ఏకే తండా, బాలు నాయక్ తండా, సుభాష్ తండా) ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకే ఓట్ వేసి భారీ మెజారిటీతో గెలుపించాలి ఇంటి ఇంటికి ఎర్రబెల్లి దయాకర్ రావు కోడలు ఎర్రబెల్లి మాలతి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యశస్విని రెడ్డికి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



**పాలకుర్తి, నవంబర్ 26, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పల మండలం పెద్ద తండా గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ - పల్లె పల్లెకు ఝాన్సీ యశస్విని రెడ్డి కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యషస్విని రెడ్డి కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.

## వరంగల్ వెస్ట్ లో ప్రజాబలం వున్నా కాంగ్రెస్ నాయకుడు నాయిని

**-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**హనుమకొండ, నవంబర్ 26, మనం న్యూస్ :** వరంగల్ వెస్ట్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి చెతిస్గడ్ ముఖ్యమంత్రిని కలిసి ప్రచారం అనంతరం డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ నాయిని కి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల మద్దతుతో నాయిని భారీ మెజారిటీ తో గెలుస్తున్నారు అని అన్నారు. కెసిఆర్ ప్రజల విశ్వాసం కోల్పోయారన్నారు. కెసిఆర్ కుటుంబాన్ని తప్ప రాష్ట్రాన్ని పట్టించుకోలే అన్నారు. నిజాయితీ గల నాయిని ని గెలిపించి అసెంబ్లీ కి పంపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను ఆదుకునే పార్టీ అన్నారు.

# ఓటమి భయంతోనే కేసులు పెడుతున్న కడియం





**-కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర**

**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 26, మనం న్యూస్ :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే నాపై కేసులు పెడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఆదివారం మండలంలోని చాగల్లు, తాటికొండ, జిట్టెగూడెం గ్రామాల్లో స్థానిక నేతలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిర మాట్లాడుతూ ఓటమి భయంతోనే కడియం శ్రీహరి నాపై కేసులు పెడుతున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్శిస్తున్నారనే నా ఎ ం తో కా ం గ్రె స్ నేతలనుభయాందోళనకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదని హెచ్చరించారు. కడియం శ్రీహరి అధికార దాహంతో గతంలో ఎదురు తిరిగిన ప్రతీ ఒక్కరిని ఎనౌకౌంటర్ చేయించిన ఘనత ఆయనకే దక్కిందని గుర్తు చేశారు. అహాంకార దాహానికి అడ్డుకట్ట వేయాలంటే 30న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మారపాక రవి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్, మండల పార్టీ అధ్యక్షులు సిరిసిల్ల వెంకటేశ్వర్ రెడ్డి. కోరుకొప్పుల మహేందర్. యాదగిరి కత్తుల కట్టయ్య, నాగరబోయిన శ్రీరాములు, మార్క శ్రీనివాస్ . యాదగిరి. గ్రామ శాఖ అధ్యక్షులు కట్టమలు. రాములు. బిక్షపతి రామ నర్సు. లతోపాటు జిట్టగూడం తాటికొండ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పల్లాను గెలిపించండి



**బచ్చన్నపేట, నవంబర్ 26, మనం న్యూస్ :** జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లారాజేశ్వర్ రెడ్డి కారు గుర్తుకు ఓటేసి అధిక మెజారిటీతో గెలిపించాలని మాజి ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు కోరారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో 120,21 బూతులలో ముఖ్య అదితి గా విచ్చేసిన మాజి ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు తో పాటు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ వార్డ్ నెంబర్ కక్కర్ల మమత రాజు, నాయకులు గోవర్ధన్ రెడ్డి, నరసింహ చారి, కనకయ్య, మహేందర్ రెడ్డి, నరసయ్య, మహేందర్ గౌడ్ మహిళలు ఇంటింటా తిరుగుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన ఈ పది సంవత్సరాలు తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించి మన అభివృద్ధి ని మరింత పెంచుకోవాలని కోరుతూ ప్రచారం చేశారు.

# పల్లా ఆర్థిక సహాయం



**బచ్చన్నపేట, నవంబర్ 25, మనం న్యూస్ :** ఆదివారం బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేవరాయ పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డికి బిఆర్ఎస్ కార్యకర్తలు తెలుపగా ఇట్టి సమాచారం జనగామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని పేద కుటుంబమని సహాయం కోరగా స్పందించిన రాజేశ్వర్ రెడ్డి 5వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. పోచమ్మ కుమారునికి అండగా ఉంటామని కార్యకర్తలు అందరూ పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవాని శశిధర్ రెడ్డి, ఉపసర్పంచ్ బూడిద శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి మల్లేశం గౌడ్, వార్డు మెంబర్లు గొల్లపల్లి లక్ష్మీ యాదగిరి గౌడ్, పాండవుల మల్లేశం గౌడ్, బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ కర్రె మహేష్, వైస్ యూత్ ప్రెసిడెంట్ బంగారి సురేష్, బోడికే చంద్రం, ఎండి సయ్యద్, గుంశాల్, ముచ్చనపల్లి శేఖర్, ముచ్చనపల్లి రవి, దాసరం రమేష్ పాల్గొన్నారు.

# పల్లా గెలుపుకు తనయుడి ప్రచారం



**బచ్చన్నపేట, నవంబర్ 26, మనం న్యూస్ :** జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కొరకు తన చిన్న తనయుడు అనురూప్ రెడ్డి ఆదివారం బచ్చన్నపేట లో ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రచారంలో బాగంగా మా దాడి ని గెలిపిస్తే మీకు సంక్షేమ పథకాలతో పాటు మాకు వున్న నీలిమ ఆసుపత్రి లో ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎలాంటి రోగాలకైనా ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. నేనే అందులో డాక్టర్ నని ఇది మీకు అదనపు అవకాశం అన్నారు. మా దాడిని అధిక మెజారిటీ తో గెలిపించాలని వేడుకున్నారు. వారితో పాటు ఇర్రి రమణారెడ్డి, బొడిగం చెంద్రారెడ్డి, కృష్ణంరాజు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప రెడ్డి సిద్దిరామి రెడ్డి, షబ్బీర్ అహ్మద్, రాధ, కావ్యశ్రీ, వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, మార్క బిక్షపతి ,గండమల్ల నరేందర్, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, అజీమ్, గోపి, జిల్లా సందీప్, రాజనర్సు, నూకలనర్సింహారెడ్డి, ఉపేందర్,దస్తగిరి, శివరాత్రి రాజు, జావీద్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

### -కాంగ్రెస్ పార్టీ యువనేత ఎరబాటి మాతాజీ



**మొగుళ్లపల్లి, నవంబర్ 26, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ యువనేత ఎరబాటి మాతాజీ అహర్నిశలు పనిచేస్తూ..ఇంటింటా తిరుగుతూ..6 గ్యారంటీల గురించి వివరిస్తూ.. కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీపై తొలి సంతకమని ప్రచారం చేస్తూ..ప్రతి ఆడబిడ్డకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెబుతూ..కౌలు రైతుకు సైతం రైతుబంధు ఇస్తామని చెప్తూ.. చదువుకున్న యువకులకు నిరుద్యోగ భృతి ఇస్తామని గడపగడపకు తిరుగుతూ..గండ్ర సత్యన్న గెలుపు కోసం ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ యువనేత మాతాజీకీ ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో మొగుళ్లపల్లి మండలంలో సత్యన్నకు భారీ మెజార్టీ రావడం ఖాయమంటున్నారు విశ్లేషకులు.

## జనగామ పోలీస్ స్టేషన్‌లో రేవంత్ రెడ్డి పై కేసు నమోదు

### -బహిరంగ సభలో వ్యాఖ్యలపై బీఆర్ఎస్ కార్యకర్తల ఫిర్యాదు



**జనగామ, నవంబర్ 26, మనం ప్రతినిధి :** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 15 న జనగామ ప్రిస్టెన్ మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో కెసిఆర్ పై విద్వేష పూరిత ప్రకటనలు చేసినందుకుగా టిపిసిసి అధ్యక్షుడు ఏనుముల రేవంత్ రెడ్డి పై జనగామ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు మరియు కల్వకుంట్ల తారక రామారావు లను ఉద్దేశించి జనగామ ఎన్నికల ప్రచారంలో 2000 కోట్లతో 150 గదుల రాజభవన గృహంలోకి తెలంగాణ ప్రజలకు అనుమతి లేకపోవడంతో పాటు ప్రజా గాయకుడు గద్దరును ప్రగతి భవన్ గేటు ముందు మూడు గంటలకు కూర్చోబెట్టడం, దళితులకు, గిరిజనులకు విద్యార్థులకు ప్రవేశం లేని ప్రగతిభవన్ ఉండేందుకు లేకెందుకు బాంబులు పెట్టి కూల్చేసిన తప్పులేదని ఉద్దేశ పూర్వకంగా ప్రకటనలు చేసినందుకు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి శనివారం మురళీకృష్ణకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ ఆదేశాల మేరకు జనగామ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు.

## మృతడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**టేకుమట్ల, నవంబర్ 26, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో నవంబర్ 17న అనారోగ్యంతో మరణించిన కందుల శ్రీనివాస్ కుటుంబాన్ని గ్రామ పాలకులు, గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు మేమున్నం అంటూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లబెల్లి రమ రవీందర్, ఎంపిటిసి ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ పుప్పల రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబెల్లి విజేందర్, వార్డ్ మెంబర్ పచ్చక దిలీప్ రెడ్డి, డా భాస్కర్, నల్లబెల్లి మొండయ్య, రాజు, కొదురుపాక కుమారస్వామి, గోపగాని సదయ్య, డా.దేవేందర్, రాచపల్లి శ్రీకాంత్, ముదురుకొల్ల రవి, ఒడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కుటుంబ అభివృద్ధి కోసం ఓటు వేస్తారా

### -తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఓటువేస్తారా...

### -ప్రజా జీవన యాత్రలో ముఖ్యమంత్రి భూపేష్ భాగాల్



**కాజీపేట, నవంబర్ 26, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ప్రజాదీవెన యాత్ర 62 వ డివిజన్ సోమిడి నుండి ప్రారంభమై కాజీపేట చౌరస్తా వద్ద ముగిసిన అనంతరం కాజిపేట చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి భుపేష్ భాగాల్,తీన్మార్ మల్లన్న లు హాజరైనారు. ఈ సందర్భంగా చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి భుపేష్ భాగాల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కేసిఆర్ కుటుంబం అభివృద్ధి కోసం వోటు వేస్తారా ? మీ అభివృద్ధి కోసం ఓటు వేస్తారా ? ఆలోచించండని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణా కోసం వరంగల్ లో ఎన్నో ఉద్యమాలు,ఆందోళనలు చేస్తే కాని తెలంగాణా రాష్ట్రము ఏర్పడలేదు.

తెలంగాణా మీ కోసమా ? కేసిఆర్ కోసమా ? రెండు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజల సొమ్మును దోచుకున్నది.

బడుగు బలహీన వర్గాలను, ఆదివాసిలను మోసం చేసిన కేసిఆర్ నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు,ఉద్యోగాలు రాలేదు, 3 ఎకరాల భూమి రాలేదు,పెద్ద నోట్లు రద్దు చేసి నల్ల ధనాన్ని రూపు మాపుతానని చెప్పిండు చేసాడా ? నల్ల ధనాన్ని రూపు మాపి మీ ఖాతాల్లో 15 లక్షలు జమ చేస్తామని జమ చేసిండా ? సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇచ్చాడా ?.ప్రజల నెత్తిన వేసి మధ్యతరగతి ప్రజల నడ్డి విడిచాడు ప్రధాని మోది అని, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని ఎన్నో హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కిందని తెలిపారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి రావడం చాల సంతోషం కేసిఆర్ ఇప్పుడు చేసిన సంక్షేమ పథకాలు భుపేష్ భాగెల్ ఛత్తీస్గఢ్ లో ఎప్పుడో చేసిండని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోలందరికి పోస్టల్ బ్యాలట్ అవకాశం కల్పించకుండా మోసం చేసాడని,ప్రబుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని చెప్పి ఈ ఎన్నికలలో కేసిఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు బ్యాలట్ లేకుండా కుట్ర చేసిండనితెలిపారు. వరంగల్ పశ్చిమకు ఏదైనా వచ్చిందంటే ఆది స్మశాన వాటికలు,వైన్స్ షాప్ లు, బెల్ట్ షాప్ లని అన్నాడు. 2016 జనవరి 10న కేసిఆర్ వరంగల్ కు వచ్చినప్పుడు ప్రపంచాన్నే తలదన్నే విధంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామని చెప్పిన వరంగల్ అభివృద్ధి జరగలేదని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో బిసి లోన్స్, మైనారిటీ లోన్స్,ఎస్.లోన్స్ రాలేదు.

# పోరాటాల ఫలితమే తెలంగాణ ఎవరి దయ దక్షణ్యాలు లేవు

### -మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



**రఘునాథపల్లి, నవంబర్ 26, మనం న్యూస్ :** పోరాటాల ఫలితమే తెలంగాణ సాధ్యమైందని ఎవరి దయ దక్షిణ్యాయాలు లేవని సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వలేదని...తెలంగాణ ప్రజలు ఆందోళనలతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించుకున్నామని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..... భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతకు ముందుగా ఆయన బస్ స్టాండ్ అండర్ పాస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ప్రాధాన్యత లేదని, అందుకే బీసీలు కాంగ్రెస్ పార్టీలో గెలవడం లేదని, బిఆర్ఎస్ బీసీలకు ప్రాధాన్యత ఇచ్చి అనేక చోట్ల వారిని గెలిపించు కుంటుందని గుర్తు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ తప్పిదమేనని పొన్నాల అన్నారు. 54 శాతం ఉన్న బీసీలకు సీట్ల కేటాయింపులో సముచిత స్థానం దక్కడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఏ మాత్రం అనుభవం ,ఆలోచన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడని కలలుగంటున్నాడని, అది జరగదని, కెసిఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతాడని అన్నారు. బిజెపి గత్యంతరం లేక బీసీలను ముఖ్యమంత్రి చేస్తానని ఎన్నికల సమయంలో దొంగ జపం చేస్తుందని పొన్నాల ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి ఈ తొమ్మిదేళ్ల బీసీ అభ్యర్థులు గుర్తు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. ఇదంతా ఎన్నికల కోసం ఆడుతున్న డ్రామాలని అయన విమర్శించారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ న గెలిపించి తీరుతారని ధీమా వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్, మాజీ ఎంపీపీ దాసరి అనిత, పిఎసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్, బొంగు ఐలయ్య, బోల్లపల్లి నాగేందర్, ధర్మపురి శ్రీనివాస్, తిప్పారపు రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుంది

### -56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరిబాబు



**హసన్‌పర్తి, నవంబర్ 26, మనం న్యూస్ :** రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరిబాబు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56 డివిజన్ గోపాలపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు ఎన్నికల ప్రచారం ప్రభుత్వ అధికారుల అనుమతితో నిర్వహిస్తుండగా, బిఆర్ఎస్ పార్టీ తొత్తులు 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ ,కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో మహిళలను రానీయకుండా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ ప్రచారానికి ఎలాంటి అనుమతి తీసుకోకుండా ఇష్టానుసారంగా కాలనీలలో దౌర్జన్యంగా ప్రచారం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని కుతంత్రాలు చేసిన, ఓటర్ల మైండ్ సెట్ ను మార్చలేరని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె ఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు , నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్, నాయకులు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఆత్మ బలిదానాలతో ఏర్పడిన

# తెలంగాణలో బాగుపడింది ఆ నలుగురే

**-యువత భవిష్యత్తును నాశనం చేసి నిరుద్యోగులను దగా చేశారు**
**-గాలికి కొట్టుకుపోయిన నిరుద్యోగ భృతి రూ.3016 హామీ**
**-కాంగ్రెస్ కు ఓటు వేద్దాం నిరుద్యోగులకు న్యాయం చేద్దాం**
**-యూత్ కాంగ్రెస్ ముఖ్య సమావేశంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యలు**



పరకాల, నవంబర్ 26, మనం న్యూస్ : ఆత్మ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో బాగుపడింది కేసీఆర్ కుటుంబ సభ్యులు నలుగురే అని రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. యూత్ కాంగ్రెస్ ముఖ్య సమావేశంలో మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసిన కేసీఆర్ సర్కారు నిరుద్యోగులను దగా చేసిందని విమర్శించారు. నిరుద్యోగులకు 3016 భృతి ఇస్తానన్న మాట ఏమాయె అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేయకుండా వారి గోసకు కారకులయ్యారని ఆరోపించారు. పేపర్ల లీకులతో నిరుద్యోగులు విసుగెత్తిపోయారని అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ ను నమ్మే పరిస్థితి లేదన్నారు. మాయమాటలతో మభ్య పెట్టి ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్ కుటుంబం దిట్ట అన్నారు. అబద్దాలు చెప్పి మోసం చేయడంలో ఆ కుటుంబీకులకు ఎవరూ సాటి రారని వ్యాఖ్యానించారు. దళితులకు మూడె కరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి వంటి హామీలన్నీ గాలికి కొట్టుకుపోయాయని మండిపడ్డారు. కాంగ్రెస్ రాజ్యం తోనే నిరుద్యోగులకు, ప్రజలకు, న్యాయం జరుగుతుందని హస్తం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి వైపు పయనించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కేడర్ బలంగా ఉందని కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజార్టీతో రేవూరి ప్రకాశ్ రెడ్డి ని గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# కేంద్ర నిధులతోనే తెలంగాణ అభివృద్ధి

**-స్టేషన్ఘన్పూర్ బిజెపి అభ్యర్థి,మాజీ మంత్రి, డాక్టర్ గుండె విజయ రామారావు**



**రఘునాథపల్లి, నవంబర్ 26, మనం న్యూస్ :** తెలంగాణలో బిజెపి అధికారంలో లేకున్నా ప్రధాని మోడీ రాష్ట్రంలో అనేక అభివృద్ధి,సంక్షేమాల కు పెద్ద పేట వేసి అమలు చేస్తున్నాడని స్టేషన్ఘన్పూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయ రామారావు అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగ మండలంలోని ఫతేషాపూర్,ఇబ్రహీంపురం, మాదారం, దాసన్నగూడెం, వెల్డి, అశ్వరావుపల్లి,జాఫర్ గూడెం గ్రామాల్లో ఆయన ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలోని గ్రామపంచాయతీలకు ప్రధాని మోడీ మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలు నిధులు కేటాయించాలని, కేంద్రం కేటాయించిన నిధులతోనే రాష్ట్రంలో కేసీఆర్ సోకులు దిద్దుతున్నాడనిఅన్నారు. బిజెపిని గెలిపించి, అధికారమిస్తే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసి గ్రామాలను బలోపేతం చేస్తామన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్లు రిజర్వేషన్లు కల్పించి బిల్లు చేసిన ఘనత మోడీకే దక్కింది అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ కు ఖర్చయే సొమ్ము మొత్తం కేంద్రమే భరిస్తుందని కూడా ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కోవిడ్ వచ్చిన సమయంలో టీకా కనుక్కొని దేశ ప్రజలను కాపాడడంతో పాటు ఇతర దేశాలకు ఆ వ్యాక్సిన్ని మనం అందజేయడం జరిగిందని ఈ ఘనత కూడా మోడీకే దక్కింది అన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారని తెలిపారు. అందువల్ల కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ వీరన్న, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి,రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా సీనియర్ నాయకుడు కల్వగురి ప్రభాకర్, మండల అధ్యక్షుడు వల్లల వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కావాటి ముత్యాల యాదవ్,జిల్లా కార్యదర్శి వల్లల ఉపేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్కాపురం శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దేవర రాజు,వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి కుమార్, ఎంఎస్పి జనగామ జిల్లా ఇన్చార్జ్ జేరిపోతుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాసాధనకోసం కృషి చేయాలి



**లింగాలఘణపురం, నవంబర్ 26, మనం న్యూస్ :** అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుంటేనే నేటి సమాజంలో మార్పు వస్తుందని సర్పంచ్ కడారి కృష్ణ అన్నారు, ఆదివారం విగ్రహ ప్రతిష్ట కమిటీ ప్రధాన కార్యదర్శి గండి ఆంజనేయులు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని అసెంబ్లీ స్వీకరించిందన్నారు, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వల్లే ఓటు హక్కును పొందామని అదేవిధంగా రిజర్వేషన్లు అనుభవిస్తున్నా మన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ వల్లే నేడు మనం స్వేచ్ఛా ను అనుభవిస్తున్నా మన్నారు, నేటి యువత ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలనుకోరారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ అధ్యక్షులు చిటుకుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గుగ్గిల శ్రీకాంత్, మరియు బైరు వీరయ్య, దూసరి సోమ నరసయ్య, ఎండి పాషా,గండి శ్రీనివాస్, గండి ప్రవీణ్, ఎండి హైమత్, కొంగరి స్వామి, కడారి భరత్, అన్నపురం అంజయ్య, కానుగంటిసందీప్, గండి దశరథ, పసునూరి ఉపేందర్, గుగ్గిళ్ళనరసయ్య, జోగు ప్రశాంత్, కామెడీ మంకయ్య, జోగు పరశురాములు, రేగు సురేందర్, కడారి శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

# 5 లీటర్ల గుడుంబా పట్టివేత



**టేకుమట్ల, నవంబర్ 26, మన న్యూస్ :** సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా 5 లీటర్ల గుడుంబాను పోలీసులు పట్టుకున్నారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టేకుమట్ల మండలం వెలిశాల గ్రామ శివారులో అందుకు తండా గ్రామానికి చెందిన అజ్మీర జైపాల్ అనే వ్యక్తి వద్ద ఐదు లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద అప్పగించారు వ్యక్తిపై చట్టరీత్యా కేసు నమోదు చేసినట్లు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. ఈ యొక్క తనిఖీ లో టేకుమట్ల ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి, కానిస్టేబుల్ మహేందర్ పాల్గొన్నారు.

# గడప గడపకు బిజెపి పార్టీ ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 26, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ వర్ధన్నపేట మండల కేంద్రం లోని 11వ వార్డు లో గడప గడపకు వెల్లి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కొండేటి శ్రీధర్ కి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి వారిని గెలిపించాలని కోరుతూ గడప గడపకు తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది. ఇందులో భాగంగా పట్టణ అధ్యక్షులు చీటూరి రాజు, పట్టణ ఉపాధ్యక్షులు వెలమకాంటి గిరిప్రసాద్,ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దురి రాజు, జిల్లా నాయకులు కొండేటి సత్యం, ఎస్ సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రవికుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెపాక అనిల్, వర్ధన్నపేట సోషల్ మీడియా ఇంచార్జి బాల్లె విక్రమ్,పట్టణ ఎస్ సీ సెల్ అధ్యక్షులు కొండేటి బాబు, శివ, మహేష్, ఎలియా, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బిఆర్ఎస్ పార్టీ ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 26, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణం లోని 11వ డివిజన్ లో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారం లో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ, నూతన మేని గుఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను నమూనా బ్యాలెట్ వివరిస్తూ వారి అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నమనేని మోహన్ రావు, మడిషెట్టి లక్ష్మణ్, సిలివేరు రాజు, రామగిరి ప్రశాంత్, తోట శ్రీనివాస్ పులి సత్యనారాయణ, బొంపెల్లి వెంకటేశ్వర రావు, ఆకుల కమలాకర్,ఆకుల రాంచేందర్,చిదిరాల రమేష్, మైసా వీరేందర్, ఎడ్ల మల్లికార్జున్, మహమ్మద్ సొహెల్, బండి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి నర్సంపేటను మరింత అభివృద్ధి చేస్తా





**-మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించండి**

**-నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా...**

**-నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి..**

**-బతుకమ్మలు, బోనాలు, కోలాటాలు, డప్పు చప్పులతో ఘన స్వాగతం**

**-గ్రామాల్లో కొనసాగిన బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం**

చెన్నారావుపేట, నవంబర్ 26, మనం న్యూస్ : ఆశీర్వదించండి నర్సంపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడవ విడత మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా మహిళలు బతుకమ్మలు, బోనాలు, కోలాటాలు, డప్పు చప్పుల నడుమ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం భోజేర్వు, పుల్లయ్యబోడు తండ, తిమ్మరాయిని పహాడ్, జోజిపేట నారాయణ తండ, నంబర్ వన్ కాలనీ, అక్కల్ చెడ, చెన్నారావుపేట, పాత ముగ్ధంపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేశానని అలాగే ప్రతి గల్లీకి సిసి రోడ్డును వేయించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి ఏదీ లేదన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి రానున్న



అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామాల్లోని, తండాలలోని ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. మరోసారి నర్సంపేట ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. అలాగే తిమ్మరాయిని పహాడ్ గ్రామ శివారులో పొలం వద్ద కూలి పనులు చేస్తున్న కూలీలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు రాష్ట్ర డైరెక్టర్, ఎన్నికల మండల ఇన్చార్జి రాయిడి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ బుర్రి తిరుపతి, మాజీ జడ్పిటిసిలు జున్నుతుల రాంరెడ్డి, ఏటుకూరి బాలజోజి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, కొండవీటి ప్రదీప్ కుమార్, బిఆర్ ఎస్వి జిల్లా అధ్యక్షులు పిల్లల నాగరాజు, ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ అనుముల కుమార స్వామి, సర్పంచులు ఉప్పరి లక్ష్మి, పిండి విజయ బిక్షపతి, కొండవీటి పావని, బోడ సమ్మ నాయక్, అంద్ర విజయరాణి బాలజోజి, సుంకరి లావణ్య సాంబయ్య, బోడ శాంతి, అంగోతు అరుణ వీరా సింగ్, బోడ బద్దు నాయక్, బుర్ర సుదర్శన్ గౌడ్, బానోతు దేవ్ సింగ్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, ఎంపీటీసీ మొగిలి రమాదేవి కేశవరెడ్డి, బోడ మురళి నాయక్, సయ్యద్ బషీర్, పెద్దబోయిన చేరాలు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# అవకాశమివ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**-ఇంటింటి ప్రచారం నిర్వహించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**-గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలపై ప్రచారం**

**-చల్లా ధర్మారెడ్డికి ఇక కాలం చెల్లింది**

**-బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలుకుదాం-**

**-కాంగ్రెస్ రాజ్యాన్ని స్వాగతిద్దాం**



పరకాల, నవంబర్ 26, మనం న్యూస్ : గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల మేనిఫెస్టోను ప్రజలకు వివరించడం, ఈ ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడం ఈ మూడు అంశాలే ప్రధాన అజెండాగా కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా పరకాల పట్టణంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని మాటిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఓ ఉత్సవ విగ్రహం అని, పదేళ్ల పాలనలో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదన్నారు. నియంతృత్వ పోకడలతో వ్యవహరించడానికి మళ్లీ సిద్ధపడుతున్నారని విమర్శించారు. ఒకప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవని, ప్రజలు చైతన్యవంతులయ్యారని బీఆర్ఎస్ కు చెక్ పెట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, తిరిగి అదే పార్టీకి అధికారం కట్టబడితే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

## పంట నష్టం చేసిన వారిపై మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు




**మొగుళ్లపల్లి, నవంబర్ 26, మనం న్యూస్ :** మిరప పంటలోకి ఎడ్లబండ్లను తోలి మిరప పంటను నష్టం చేసిన వారిపై మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఫిర్యాదు చేసినట్లు పొన్నాల తిరుపతి అనే రైతు విలేకరులకు తెలిపారు. ఆదివారం ఆయన ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామ శివారులో నాకు ఉండబడిన కొంత భూమిలో మిరప పంటను వేయగా..అదే గ్రామానికి చెందిన అనుముల రాజిరెడ్డి, అనుముల దేవేందర్, యార లింగారెడ్డి అను వారు శనివారం సాయంత్రం 6 గంటల సమయాన వారికి మేము భూమి అమ్మలేదనే కారణంతో కక్షగట్టి అక్రమంగా వారికి చెందిన ఎడ్లబండ్లతో మిరప పంటలోకి వెళ్లి, మిరప పంటతోట చుట్టూ తిరుగగా.. చెట్లు విరిగి..మిరపకాయలు రాలిపోయి నాకు పూర్తి పంట నష్టం వాటిల్లిందని ఆయన వాపోయారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన కొందరు రైతులతో కలిసి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోరున విలపించారు.



## బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్..!

**- మేదరమట్ల గ్రామ ఉపసర్పంచ్ వంగపండ్ల పద్మ-సంపత్ కాంగ్రెస్ లో చేరిక**

**- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన గండ్ర సత్యనారాయణ రావు**



**మొగుళ్లపల్లి, మనం న్యూస్:** మొగుళ్లపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మండలంలోని మేదరమెట్ల గ్రామ ఉపసర్పంచ్ వంగపండ్ల పద్మ-సంపత్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులు 100 మందితో కలిసి ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..అవినీతి, అసమర్థ పాలన పోవాలంటే తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని, భూపాలపల్లిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రజలు చెయ్యి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కడియం శ్రీహరి సంఘీభావం తెలిపిన విశ్వబ్రాహ్మణులు



**లింగాల ఘనపురం, నవంబర్ 26, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కి లింగాలఘనపురం మండల అధ్యక్షులు రాజు,రఘునాథ్ పెల్లి అధ్యక్షులు తిరుపతి, యూత్ అధ్యక్షులు రాజు, తోపాటు మా విశ్వబ్రాహ్మణులు పూర్తి సంఘీభావం తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని కులవర్గలు అభివృద్ధి అవుతాయని అన్నారు,మా విశ్వబ్రాహ్మణులు బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి ఓటువేసి గెలుపుంచుకుంటాం అని తేలిపారు

## పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానివే

**-ఎమ్మెల్యే అభ్యర్థి దశమంత రెడ్డి**



**బచ్చన్నపేట, నవంబర్ 26, మనం న్యూస్ :** తెలంగాణ ప్రజలకు అందిస్తున్న పథకాలన్ని కేంద్రం పంపించినవే కేసీఆర్ ప్రభుత్వం అబద్దాలు చెపుతున్నాయని అన్నారు జనగామ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డి. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రోడ్ షో లో వారు మాట్లాడుతూ దేశంలో మోడీ పాలన ప్రపంచ స్థాయిలో గుర్తుండిపోయిందన్నారు. ఎలాంటి అవీనీతి లేనే పాలన మోడీది అన్నారు. ఒక సిద్ధాంత పరమైన క్రమశిక్షణ కలిగిన పార్టీ బిజెపి అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనను అంటామొందించాలంటే బిజెపి ప్రభుత్వం రావాలన్నారు. విద్యా, వైద్యని అమ్ముకొని మోసం చేసి సంపాదించిన రాజేశ్వర్ రెడ్డిని చిత్తుగా వొదించాలన్నారు, అవినీతి పాలన, బిఆర్ఎస్, అమ్మకోలు పార్టీ కాంగ్రెస్, నమ్మకమైన పార్టీ బిజెపి అని అన్నారు. గత 55ఏళ్ళ పాలనలో అసమర్థ పాలన సాగింకగించిన కాంగ్రెస్ కళ్ళబొల్లి పథకాలతో మభ్యపెడుతుందన్నారు. సుస్థిర పాలన కావాలంటే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలన్నారు. మీ అమూల్యమైన ఓటు కమలం గుర్తుకు ఓటేసి నన్ను అసెంబ్లీకి పంపాలని కోరారు. రోడ్ షో లో అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, మండల పార్టీ అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, బంగారు మహేష్, జూకంటి గణేష్, గద్ద రాజు, బేజాడి సిద్దులు, పోతుల వెంకట్, డొంతుల చెంద్రమౌళి, పెండెం నగేష్, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పైస రాజశేఖర్, సందెల రాము, పురాణం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల మద్దతు పళ్ళకే

**బచ్చన్నపేట, నవంబర్బ 26, మనం న్యూస్:** పద్మశాలీల మద్దతు పల్లా రాజేశ్వర్ రెడ్డి కే అని ఆ సంఘం మండల అధ్యక్షులు గుర్రపు బాలరాజు అన్నారు. ఆదివారం, జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి మద్దతుగా పల్లా తనయుడు అనురూప్ రెడ్డి బచ్చన్నపేట పద్మశాలి సంఘంలో పద్మశాలిల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలిలకు కెసిఆర్ పథకాలు ప్రతి ఒక్కటి చేరేలా కృషి చేస్తామని అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీలో చూడాలని పద్మశాలిలను కోరారు. మండల శ్రీరాములు జనగామ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, బచ్చన్నపేట సర్పంచి వడ్డేపల్లి మల్లారెడ్డి కార్యదర్శి గుర్రంపు బాలరాజు ,కో ఆప్షన్ నెంబర్ ఎండి షబ్బీర్, టిఆర్ఎస్ మండల నాయకులు కొండ వెంకటరెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, పందిపెల్లి సిద్ధిరామిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ గంధ మల్ల నరేందర్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగెల కరుణాకర్ రెడ్డి పద్మశాలి సంఘ నెంబర్లు మచ్చ నరేందర్ పాల్గొనడం జరిగింది.

# మాదిగల వర్గీకరణకు కట్టుబడి ఉన్నా





**-కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 26, మనం న్యూస్ :** డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ మాదిగ, ఉపకులాల ఆత్మీయ సభలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్టేషన్గన్పూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడుతూ గతంలో మంత్రిగా పనిచేసిన రోజుల్లో దళితులకు భూములు, ఇండ్లు మంజూరు, మాదిగ, మాదిగ ఉపకులాలకు ప్రభుత్వ ఫలాలు అందించాలనే లక్ష్యంతో షెడ్యూల్ కులాలు వర్గీకరణ చేయాలని దండోరా కు మద్దతుగా నిలిచానని తెలిపారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ తో కలసి భారత ప్రధానికి వినతించినా ఎటువంటి కార్యచరణ ముందుకు జరగలేదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో వర్గీకరణ చేపడతామని మెనిఫెస్టోలో పెట్టి ఇప్పటివరకు కూడా చేయలేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా పార్లమెంటులో ప్రవేశపెట్టి వెంటనే వర్గీకరణ చేపట్టాలని పేర్కొన్నారు. బిజెపి నేతలు మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయం పబ్బం గడుపుచున్నారని తెలిపారు.కుల వ్యవస్థను ప్రోత్సాహిస్తున్న బిజెపికి నమ్మే పరిస్థితిలో లేదన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. షెడ్యూల్ కులాల వర్గీకరణకు కట్టుబడి ఉంటానని, మాదిగలు కోరుకుంటే రానున్న రోజుల్లో మాదిగల పోరాటానికి నాయకత్వం వహిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నేత వంగపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు నీరటి ప్రభాకర్, సింగపురం జగన్, రాజేష్ కన్నా, చంద్రశేఖర్ సంజయ్ కుమార్ రాములు సురేందర్ రెడ్డి రమేష్ బాలరాజు బిక్షపతి యాకయ్య గిరిబాబు నరసయ్య పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ఢిల్లీదే పెత్తనం

**-పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగ రావు**



**మొగుళ్లపల్లి, నవంబర్ 26, మనం న్యూస్ :** కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ఢిల్లీదే పెత్తనమని పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్, బిజెపిలకు లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారంటీ కార్డును ప్రజలు నమ్మొద్దని తెలిపారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు, కరంట్ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేక పోయిందో ఒక సారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన బుద్ది చెప్పాలని తెలిపారు. బాధ్యతయుతమైన బీఆర్ఎస్ పార్టీ మేనిపెస్టోతోనే ప్రజలకు భరోసా అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకట రమణారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అయన ఓటర్లకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోటే ధర్మన్న, ఉప సర్పంచ్ పడిదల సరోజన బాబురావు, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పొతంగల్లు జనార్ధన్ మంగళపల్లి శ్రీనివాస్, బండారి రామస్వామి, చెక్క శ్రీధర్, దేవునూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు అండగా బిఆర్ఎస్ పార్టీ,

# అభ్యర్థి కడియం గెలిపించుకోవాలి

**జిల్లా మత్స్యకార్మిక సంఘం అధ్యక్షులు నీల రాజు**



**లింగాల ఘనపురం, నవంబర్ 26, మనం న్యూస్ :** ముదిరాజులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉందని జిల్లా మత్యశాఖ కార్మిక సంఘం జనగాం జిల్లా అధ్యక్షులు నీల రాజు అన్నారు,ఆదివారం లింగాల ఘనపూరం గ్రామంలో ముదిరాజు కుల సభ్యులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు నీల రాజు మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలుపుంచుకోవాలని అన్నారు, ముద్దిరాజు కుల స్థులు కడియంకు సంఘీభావం తెలుపుతూ, గెలుపుకు దెయ్యంగా కృషి చేస్తామని తేలిపారు , మత్యాకార్మికులకు మొపైడ్ వాహనాలు,ఉచిత చేపపిల్లలు ఇచ్చారని కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందినరాని అన్నారు,ముద్దిరాజులకు భూషత్ లో నామినేట్ పదవులు,ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ పదవులు కేటాయించాలని కోరారు,ముద్దిరాజు సంఘం మండల అధ్యక్షుడు నీలా గోపాల్, కార్యదర్శి యాకయ్య,ముద్దిరాజు కుల సభ్యులు పాల్గొన్నారు